## క్లుప్తంగా

### ఫిజియోథెరపీ సెంటర్ ప్రారంభించిన ఎమ్మెల్యే



సెంటర్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సత్యం

రామడుగు: మండలంలోని గోపాల్‌రావుపేట గ్రామంలో ఓ ప్రైవేటు ఫిజియోథెరపీ సెంటర్‌ను చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం శుక్రవారం ప్రారంభించారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు ఫిజియోథెరపీ సేవలు అందుబాటులోకి తీసుకురావడం శుభపరిణామమన్నారు. మంచి వైద్య సేవలు అందించాలని కోరారు. కార్యక్రమంలో వైద్యాధికారి హరికృష్ణ, మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జవ్వాజీ హరీష్, మాజీ అధ్యక్షులు బొమ్మరవేణి తిరుపతి పలువురు పాల్గొన్నారు.

### మున్సిపల్ కమిషనర్‌కు వినతి



వినతిపత్రం ఇస్తున్న ప్రజాసంఘాల నాయకులు

హుజూరాబాద్: పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ సమ్మయ్యకు శుక్రవారం ప్రజా సంఘాల నాయకులు వినతి పత్రం సమర్పించారు. జమ్మికుంట రోడ్డులోని ప్రభుత్వాసుపత్రి సమీపంలో డివైడర్ చౌరస్తా వద్ద ఉండటంతో వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని, డివైడర్‌లో సగభాగం తొలగించి ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని వినతి పత్రంలో కోరారు. కార్యక్రమంలో నాయకులు వెంకట ప్రసాద్, వేల్పుల ప్రభాకర్, మార్త రవీందర్ పాల్గొన్నారు.

### మున్నూరుకాపులు అన్నిరంగాల్లో రాణించాలి



షానగర్‌లో సమావేశమైన మున్నూరుకాపులు

రామడుగు: మున్నూరుకాపులు అన్నిరంగాల్లో రాణించాలని మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, అల్గీ రాష్ట్ర కన్వీనర్ ఉప్పుల అంజనీప్రసాద్ కోరారు. మండలంలోని షానగర్‌లో శుక్రవారం మున్నూరుకాపు మండల సంఘం ముఖ్య నాయకుల సమావేశంలో పలు అంశాలపై చర్చించారు. సమావేశంలో సంఘం నాయకులు శ్రీనివాస్‌పటేల్, రమేష్, తిరుపతి, రవీందర్, సత్యనారాయణ, సైండ్ల నర్సింగం.పూరెల్ల రత్నాకర్ పలువురు పాల్గొన్నారు.

### నూతన కార్యవర్గం

చిగురుమామిడి: చిగురుమామిడి మండల సీపీఐ మహాసభలో శుక్రవారం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లు జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి తెలిపారు. మండల కార్యదర్శిగా నాగెల్లి లక్ష్మారెడ్డి, సహాయకార్యదర్శులుగా బూడిద సదాశివ, చాడ శ్రీధర్‌రెడ్డి, పైడిపెల్లి నరేశ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నామని, వీరితో పాటు మరో 20 మంది కార్యవర్గ, కౌన్సిల్ సభ్యులుగా ఎన్నికయ్యారని తెలిపారు.

### బాధ్యతలు స్వీకరణ

గన్నేరువరం: గన్నేరువరంతహసీల్దార్‌గా శుక్రవారం జె. నరేందర్ బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడి తహసీల్దార్ ఇప్ప నరేందర్ కరీంనగర్ అర్బన్‌కు బదిలీ కాగా అక్కడ నుంచి జె. నరేందర్ గన్నేరువరంకు బదిలీపై వచ్చారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

### మత్స్యపారిశ్రామిక సహకార సంఘం ఏర్పాటు



ఆర్డర్ కాపీ అందుకుంటున్న శ్రీధర్, తదితరులు

గన్నేరువరం: మత్స్యపారిశ్రామిక సహకార సంఘం సొసైటీగా చాకలివానిపల్లె ఏర్పడినట్లు గ్రామంలోని ముదిరాజ్‌లు తెలిపారు. శుక్రవారం కరీంనగర్‌లో సొసైటీ రిజిస్ట్రేషన్ ఆర్డర్ కాపీని మత్స్యశాఖ ఏడీ విజయభారతి, మత్స్య అభివృద్ధి అధికారి మంజుల, మత్స్య పారిశ్రామిక సహకార సంఘం జిల్లా అధ్యక్షుడు పిట్టల రవీందర్, ఉపాధ్యక్షుడు కుమారస్వామి చీఫ్ ప్రమోటర్ కూన శ్రీధర్‌కు అందజేశారన్నారు. అనంతరం ముదిరాజ్‌లు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో కూన సంపత్, తిరుపతి బోయిని బాలయ్య పాల్గొన్నారు.

### కొట్టుకుపోయిన రేకులు

శంకరపట్నం: మండలంలోని మొలంగూర్‌లో గురువారం అర్ధరాత్రి వీచిన గాలులకు పూదరి రవి ఇంటి ముందు వేసిన రేకులు కొట్టుకుపోయాయి. ఐరన్‌పైపులతోపాటు రేకులు ముక్కలై సమీపంలోని టేకుచెట్లపై పడిపోయాయని, సుమారు రూ.40 వేల నష్టం జరిగిందని బాధితులు తెలిపారు.

# ‘ఇందిరమ్మ’ ఎంపికలో అక్రమాలు

వీణవంక: ఇందిరమ్మ ఇళ్ల ఎంపికలో అక్రమాలు జరిగాయని ఆరోపిస్తూ మండలంలోని కోర్కల్ గ్రామస్తులు ఆందోళన చేశారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. వీణవంక-కరీంనగర్ ప్రధాన రోడ్డుపై ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. అనర్హులను ఎంపిక చేశారని కాంగ్రెస్ నాయకులు, అధికారులకు నచ్చిన వారికే జాబితాలో పేర్లు రాశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇళ్లు కట్టుకున్న వారికి సైతం డబ్బులు తీసుకొని ఎంపిక చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉన్నతాధికారులు స్పందించి న్యాయం చేయాలన్నారు. రాస్తారోకోతో వాహనాలు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. ఈ కార్యక్రమంలో మర్రి కుమార్, మర్రి స్వామి, పూదరి అనిల్, రాకేశ్ మహిళలున్నారు.



కోర్కల్ రోడ్డుపై ధర్నా చేస్తున్న గ్రామస్తులు

**అర్హులకే ఇళ్లు మంజూరు చేయాలి**

అర్హులకే ఇందిరమ్మ ఇళ్ల మంజూరు చేయాలని బీఆర్‌ఎస్వీ రాష్ట్ర నాయకుడు రాపర్తి అఖిల్‌గౌడ్ అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం మాట్లాడారు. ఇళ్లు లేని వారిని గుర్తించి మంజూరు చేయకుండా అనర్హులను ఎంపిక చేయడమేంటని ప్రశ్నించారు. అధికారులు కూడా వారికి వత్తాసు పలకడం సరికాదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని, కేసీఆర్‌ను విమర్శించడం తప్ప కాంగ్రెస్ నాయకులు చేసేదేమి లేదని, రానున్న స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ప్రజలు బొంద పెట్టడం ఖాయమన్నారు.

**కాంగ్రెస్ నేతల అనుచరులకే ఇళ్లు**

శంకరపట్నం: కాంగ్రెస్ నేతల అనుచరులకే ఇందిరమ్మ ఇళ్లు ఇస్తున్నారని సీపీఐ జిల్లా వార్యవర్గ సభ్యుడు బోయిని అశోక్ ఆరోపించారు. మండలంలోని కేశవపట్నం సీపీఐ మండల కార్యాలయంలో శుక్రవారం మాట్లాడారు. ఇందిరమ్మ కమిటీ సభ్యులే ఇళ్లు మంజూరు చేయించుకున్నారని ఆరోపించారు. పేదలకు ఇవ్వకుండా అధికార పార్టీ నేతలు బంధువులు, కుటుంబసభ్యుల పేర్లు జాబితాలో నమోదు చేశారన్నారు. అధికారులు రీసర్వే చేసి గూడులేని నిరుపేదలకు ఇళ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో మండల కార్యదర్శి సమ్మయ్య, లక్ష్మణ్,సదానందం పాల్గొన్నారు.





శంకరపట్నం: మాట్లాడుతున్న బోయిని అశోక్

## అన్నప్రాసన, అక్షరాభ్యాసం



శంకరపట్నం: అంగన్‌వాడీ కేంద్రాల్లో బాలింతలు, గర్భిణులు, చిన్నారులకు పోషక పదార్థాలు అందిస్తున్నామని ఐసీడీఎస్ సీడీపీవో శ్రీమతి అన్నారు. మండలంలోని తాడికల్, చింతలపల్లి అంగన్‌వాడీ కేంద్రాల్లో శుక్రవారం గర్భిణులకు సీమంతం, చిన్నారులకు అక్షరాభ్యాసం, అన్నప్రాసన చేశారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్లు పద్మ, అరుణ, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## బొమ్మనపల్లిలో గ్రంథాలయం ఏర్పాటు చేస్తాం

**సిద్దిపేట జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కేడం లింగమూర్తి**

చిగురుమామిడి: మండలంలోని బొమ్మనపల్లి గ్రామంలో గ్రంథాలయం ఏర్పాటుకు కృషిచేస్తానని సిద్దిపేట జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్, బాల వికాస స్వచ్ఛంద సంస్థ చైర్మన్ కేడం లింగమూర్తి హామీ ఇచ్చారు. శుక్రవారం బొమ్మనపల్లి బాల వికాస సంస్థ వాటర్ ప్లాంట్ ఎదుట ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. గ్రామంలో గ్రంథాలయం ఏర్పాటు చేయాలని కొన్నినెలలుగా కోరుతున్నారని కరీంనగర్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్, రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమశాఖా మంత్రి పొన్నం ప్రభాకర్ సహకారంతో ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఆరోగ్య ఉపకేంద్రం పనులు బేసిమెంట్ స్థాయిలో నిలిచిపోయాయని, పశువుల ఆసుపత్రి భవనం కూలడానికి సిద్ధంగా ఉందని గ్రామస్తులు వివరించారు. నూతన గ్రామపంచాయతీ భవనం మంజూరుకు కృషిచేయాలని, చిగురుమామిడి-బొమ్మనపల్లి మట్టిరోడ్డు అధ్వానంగా ఉందని బీటీ రోడ్డుకు కృషి చేయాలని మాజీ ఎంపీటీసీ మిట్టపెల్లి మల్లేశం, కాంగ్రెస్‌పార్టీ గ్రామ అధ్యక్షుడు మాచమల్ల రమణయ్య, నాయకులు కానుగంటి సత్యనారాయణరెడ్డి, మడమడకల రాజిరెడ్డి, మాచమల్ల కిషోర్, ధర్మసమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు తాల్ల నరేశ్ తదితరులు కోరారు. గ్రామ సమస్యలను మంత్రి దృష్టికి తీసువెళ్లి పరిష్కారమయ్యేలా చూస్తానన్నారు.



మాట్లాడుతున్న లింగమూర్తి

## క్రీడా నైపుణ్యాలు పెంపొందించుకోవాలి





మాట్లాడుతున్న జడ్జి కిరణ్‌కుమార్, కరాటే శిక్షణ తరగతులను ప్రారంభిస్తున్న కమిషనర్ సమ్మయ్య

హుజూరాబాద్: విద్యార్థులు క్రీడా నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సీనియర్ సివిల్ జడ్జి పీబీ కిరణ్‌కుమార్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో మున్సిపాలిటీ ఆధ్వర్యంలో పిల్లలకు ఉచిత వేసవి క్రీడా శిక్షణ శిబిరాన్ని ప్రారంభించారు. వేసవి సెలవులను విద్యార్థులు వృథా చేయకుండా క్రీడా నైపుణ్యాలను పెంపొందించుకోవాలన్నారు. ఆటలతో శారీరక, మానసిక ఉల్లాసం కలుగుతుందన్నారు. విద్యార్థులు సెల్‌ఫోన్లకు దూరంగా ఉండాలని, క్రీడలతో నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయన్నారు. కార్యక్రమంలో ఎంఈవో శ్రీనివాస్, హాకీ క్లబ్ మాజీ అధ్యక్షులు కొలిపాక శ్రీనివాస్, కమలాపూర్ రిటైర్డ్ ఎంఈఓ రామ్ కిషన్ రాజు, కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు తాళ్లపల్లి శ్రీనివాస్‌గౌడ్, డాక్టర్ నవీన్, కబడ్డీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు సొల్లు సారయ్య, సలహాదారు కొన్ని రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**కరాటేతో ఆత్మవిశ్వాసం..**

విద్యార్థులకు కరాటేతో ఆత్మవిశ్వాసం పెంపొందుతుందని మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య అన్నారు. శుక్రవారం పట్టణంలోని కాకతీయ పాఠశాల క్రీడా మైదానంలో వేసవి ప్రత్యేక కరాటే శిక్షణ తరగతులను ప్రారంభించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ.. విద్యార్థులు వేసవి సెలవులు వృథా చేసుకోకుండా కరాటే తరగతులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కరాటేతో శారీరక, మానసిక ఉల్లాసం కలుగుతుందన్నారు. కార్యక్రమంలో కరాటే మాస్టర్ ఎస్కే జలీల్, ఎక్సైజ్ ఎస్సై వినోద్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు మేకల తిరుపతి, ఏఎంసీ మాజీ డైరెక్టర్ మొహమ్మద్ ఖలీద్‌హుస్సేన్, ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షుడు సమ్మయ్య, మైనార్టీ సోషల్ మీడియా కన్వీనర్ లక్ష్మణమూర్తి, బండ శ్రీనివాస్ ఉన్నారు.



మాట్లాడుతున్న మార్కెట్ చైర్‌పర్సన్ స్వప్న



చిగురుమామిడి: వినతిపత్రం ఇస్తున్న రమేశ్

### కొనుగోలు కేంద్రం సందర్శన

జమ్మికుంట: మండలంలోని మడిపల్లిలో ఐకేపీ కొనుగోలు కేంద్రాన్ని జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ చైర్ పర్సన్ స్వప్న శుక్రవారం సందర్శించారు. బస్తాకు రెండు కిలోల తరుగు తీస్తున్నారని రైతులు తెలపగా వెంటనే ఏపీఎంతో ఫోన్‌లో మాట్లాడి బస్తాకు కిలో తీసుకోవాలని సూచించారు. కేంద్రాల వద్ద హమాలీలకు మంచినీటి వసతి, మజ్జిగ ప్యాకెట్లు ఇవ్వాలని ఆదేశించారు. కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్ ఎగ్గెటి సదానందం, పార్టీ అధ్యక్షుడు ఉప్పుల సాంబశివరెడ్డి, యువజన కాంగ్రెస్ కార్యదర్శి చెన్నవేన రమేష్, నాయకులు అంబాల రాజు, మ్యాకమల్ల అశోక్, మంగ అశోక్, రామిడి సూర్యతేజారెడ్డి, రైతులున్నారు.

చిగురుమామిడి: మండలంలోని బొమ్మనపల్లి గ్రామంలో ప్రభుత్వ జెడ్పీ పాఠశాల పక్కన ఐకేపీ మార్కెట్‌కు ఎంత స్థలం అనుకూలంగా ఉంటే అంత స్థలం ధాన్యం కొనుగోలుకు కేటాయిస్తామని కరీంనగర్ ఆర్డీవో మహేశ్వర్ హామీ ఇచ్చారని రైతు సంఘం అధ్యక్షుడు, మాజీ ఎంపీటీసీ కత్తుల రమేశ్ తెలిపారు. శుక్రవారం కరీంనగర్ కలెక్టరేట్‌లో ఆర్డీవోకు, తహసీల్దార్‌లకు వినతిపత్రాలు సమర్పించారు. రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశాల మేరకు ఐకేపీ మార్కెట్ కోసం స్థలం కేటాయిస్తామన్నారని, సర్వేయర్‌తో కొలతలు వేయిస్తామని చెప్పారని వివరించారు. ఆర్డీఓను కలిసిన వారిలో బొమ్మనపల్లి మాజీ ఎంపీటీసీ మల్లేశం, బీజేపీ మండల ఉపాధ్యక్షుడు శంకర్, హమాలీ ఐక్యసంఘం అధ్యక్షుడు మొగిలి, ఉపాధ్యక్షుడ్లు చిన్నరాజయ్య, ప్రధానకార్యదర్శి రవి, వెంకటరాజంలున్నారు.

### నేడు విద్యుత్ సరఫరా బంద్

హుజూరాబాద్: పట్టణంలోని విద్యానగర్ ఫీడర్ పరిసర ప్రాంతాల్లో మరమ్మతుల దృష్ట్యా పట్టణంలోని పలు ప్రాంతాల్లో శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని టౌన్ ట్రాన్స్‌కో ఏఈ ఎం.శ్రీనివాస్ శుక్రవారం ప్రకటనలో తెలిపారు. ఉదయం ఏడు గంటల నుంచి తొమ్మిద గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని, వరంగల్ రోడ్డు, విద్యానగర్, గాంధీనగర్, కాకతీయ కాలనీ, పాత సూపర్‌బజార్, ఓల్డ్ ఎక్స్చేంజ్ ఆఫీస్ ఏరియాల్లో విద్యుత్ ఉండదని వినియోగదారులు సహకరించాలన్నారు.

### సన్మానం



హుజూరాబాద్: పట్టణానికి చెందిన బత్తుల మానస జూనియర్ సివిల్ జడ్జిగా ఎంపిక కాగా శుక్రవారం రాష్ట్ర పద్మశాలీ సంఘం ఆధ్వర్యంలో సన్మానించి జ్ఞాపిక అందజేశారు. కార్యక్రమంలో సంఘం బాధ్యులు సంగెం సత్యనారాయణ, చిలుకమారి శ్రీనివాస్, నాయకులు ఇప్పకాయల సాగర్, కూరపాటి రామచంద్రం, సంగెం శ్రీనివాస్, వడ్డేపల్లి యాదగిరి, వెంకట్, వేముల శ్రీహరి, ఇప్పలపల్లి నరేష్ తదితరులున్నారు.

### రిటైర్డ్ హెచ్‌ఎంకు...



హుజూరాబాద్: వెంకట్రామ్‌పల్లి గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో హెచ్‌ఎంగా పనిచేసిన పెద్దపేట రమేష్‌ను శుక్రవారం పట్టణంలోని సైదాపూర్ రోడ్డులోని శ్రీవెంకటేశ్వర మ్యారేజ్ బ్యూరో కార్యాలయంలో తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సన్మానించారు. అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు చందుపట్ల జనార్దన్ శాలువాతో సత్కారించారు. కార్యక్రమంలో అసోసియేషన్ బాధ్యులు బోంగోని వెంకటయ్య,రావి కంటి రామకృష్ణయ్య,శనిగరం నరేందర్,చీకట్ల సమ్మయ్య,వీరస్వామి,నాయకులు తాటిపాముల కనకయ్య,గూడూరి స్వామిరెడ్డి తదిరులు ఉన్నారు.

### ‘పది’ విద్యార్థులకు..



రామడుగు: రామడుగు జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులు పదో తరగతి ఫలితాలలో వంద శాతం ఉత్తీర్ణత సాధించారని హెచ్‌ఎం పద్మజ తెలిపారు. నునుగొండ రితిక 567, తేజస్విని 538, మనీషా 528, లావణ్య 522 మార్కులు సాధించగా శుక్రవారం పాఠశాలలో విద్యార్థులను సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శైలజ, కళాప్రపూర్ణజ్యోతి, కిషన్, శ్రీనివాస్, సర్వర్, శ్రీనివాస్‌రెడ్డి, దేవేందర్, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ లక్ష్మీ ఉన్నారు.

## పేద కుటుంబాలకు సీఎంఆర్‌ఎఫ్ భరోసా



గంగాధర: చెక్కులు అందజేస్తున్న మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ జాగిరపు రజిత,తదితరులు

గంగాధర: పేద, మధ్య తరగతి కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి భరోసాగా నిలుస్తోందని మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ జాగిరపు రజిత అన్నారు. మండలంలోని మధురానగర్ ప్రజా కార్యాలయంలో వివిధ గ్రామాలకు చెందిన 72 మంది లబ్ధిదారులకు మంజూరైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను శుక్రవారం పంపిణీ చేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. నాయకులు పురమల్ల మనోహర్, రామిడి రాజిరెడ్డి, గరికుంటి కరుణాకర్, దోమకొండ మహేష్, సత్తు కనుకయ్య, దోర్నాల శ్రీనివాస్‌రెడ్డి, కోల ప్రభాకర్, ముద్దం నగేష్, కర్ర బాపురెడ్డి, మంత్రి మహేందర్, అంజి పాల్గొన్నారు.

రామడుగు: మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద శుక్రవారం సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జవ్వాజీ హరీశ్, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ బొమ్మరవేని తిరుమల లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో వైస్‌చైర్మన్ పిండి సత్యం రెడ్డి, నాయకులు బొమ్మరవేణి తిరుపతి, అనుపురం పర్శారాంగౌడ్, చంద్రశేఖర్‌రెడ్డి, కర్ణ శ్రీను, జవ్వాజీ అజయ్ పాల్గొన్నారు.



రామడుగులో చైర్‌పర్సన్ తిరుమల, తదితరులు

**కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రాక్షస పాలన సాగిస్తోంది**

హుజూరాబాద్: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రాక్షస పాలన సాగిస్తోందని టీపీసీసీ ఎస్సీ డిపార్ట్‌మెంట్ అట్రాసిటీ ఇన్‌చార్జి తిప్పారపు సంపత్ అన్నారు. శుక్రవారం పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. అగ్రవర్ణాలకు, కార్పొరేట్ కంపెనీలకు అడవిని దోచి పెట్టాలన్న ఉద్దేశంతో మోదీ, అమిత్‌షా మావోయిస్టులను ఎన్‌కౌంటర్ చేయించడం దారుణమన్నారు. శాంతియుత వాతావరణంలో చర్చలు జరపాలన్నారు. రాష్ట్ర ప్రధాన సలహాదారుడు కేశవరావు రాసిన లేఖను కేంద్ర ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోవాలన్నారు. సమావేశంలో సమావేశంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ జాయింట్ కన్వీనర్ జీడి రవితేజ, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షుడు చల్లూరి రాహుల్, యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు సంపంగి అరుణ్, సాయి పాల్గొన్నారు.

**శాంతి చర్చల ఆవశ్యకతపై సదస్సు**

జమ్మికుంట: మావోయిస్టులతో శాంతి చర్చల ఆవశ్యకతపై పట్టణంలోని ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్‌లో శనివారం సదస్సు నిర్వహించనున్నట్లు మానవ హక్కుల వేదిక ప్రతినిధి డా. తిరుపతయ్య శుక్రవారం ప్రకటనలో తెలిపారు. ఆదివాసి ప్రాంతాల్లో శాంతి నెలకొనాలని కేంద్రప్రభుత్వం, మావోయిస్టుల మధ్య కాల్పులు ఆగిపోవాలని కోరుతూ సదస్సు ఉంటుందన్నారు. శాంతి చర్చల కమిటీ చైర్మన్, రిటైర్డ్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ చంద్రకుమార్, మానవ హక్కుల వేదిక బాధ్యులు హాజరవుతారని, రాజకీయ పార్టీలు, ప్రజాస్వామిక సంఘాల నాయకులు తమ అభిప్రాయాలను తెలియచేయాలని, ప్రజలు, ప్రజాస్వామిక వాదులు హాజరు కావాలని ప్రకటనలో పేర్కొన్నారు.

**మృతుడి కుటుంబానికి సాయం**

జమ్మికుంట: మండలంలోని మడిపల్లి గ్రామానికి చెందిన కౌలు రైతు గిరవేన భిక్షపతి పంట దిగుబడి రాక అప్పుల బాధతో 2016లో ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడికి భార్య కవిత, ఇద్దరు పిల్లలు. రైతు స్వరాజ్య వేదిక రూ.40 వేలు విలువ చేసే గొర్రెలను కొనుగోలు చేసి కుటుంబానికి అందించారు. రైతు స్వరాజ్య వే దిక రాష్ట్ర నాయకులు కొండల్‌రెడ్డి, ముక్క ఐలయ్య, జిల్లా కమిటీ సభ్యులు కన్నూరి సదానందం, రాచపల్లి సమ్మయ్య, ఇంజం చైతన్యలు సమన్వకర్తలుగా వ్యవహరించి ఆ కుటుంబాకి సాయం చేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ స్వప్న, డైరెక్టర్ ఎగ్గెటి సదానందం, గ్రామశాఖ అధ్యక్షుడు ఉప్పల సాంబశివరెడ్డి, యువజన నాయకులు చెన్నవేన రమేష్, నాయకులు ఎగ్గెటి కుమారస్వామి, అబాల రాజు, మ్యాకమల్ల అశోక్, మంగ అశోక్, రామిడి సూర్యతేజరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**కులగణనను స్వాగతిస్తున్నాం**

జమ్మికుంట: కులగణను చేయాలనే కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని కాంగ్రెస్ యువజన నాయకుడు రాచపల్లి సాగర్ శుక్రవారం అన్నారు. రాహుల్ గాంధీ జోడో యాత్రలో సామాజిక న్యాయం కులగణనతోనే సాధ్యమని, దేశ వ్యాప్తంగా చేయాలనే సూచనతో రాష్ట్రంలో సీఎం రేవంత్‌రెడ్డి కులగణన చట్టం చేసి కేంద్రానికి పంపడం వల్ల దేశానికి ఆదర్శమైందన్నారు. దేశంలో మొదటగా కులగణన చేసి దేశానికి ఆదర్శంగా నిలిచిన సీఎం రేవంత్‌రెడ్డికి ప్రజల పక్షనా కృతజ్ఞతలు తెలుపారు.

### క్షీరాభిషేకం

మానకొండూర్: జనాభా లెక్కలతోపాటు కులగణన నిర్వహిస్తామని కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తూ మండల కేంద్రంలో శుక్రవారం బీజేపీ నాయకులు ప్రధాని నరేంద్రమోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. పార్టీ మండల అధ్యక్షుడు రాజిరెడ్డి, నాయకులు లక్ష్మణాచారి, శంకరాచారి, శ్రీనివాస్, కోటేశ్వర్, రవీందర్, బలరాం, ఫణీంద్రచారి తదితరులున్నారు.

గంగాధర: మధురానగర్ చౌరస్తాలో బీజేపీ నాయకులు మోదీ చిత్ర పటానికి క్షీరాభిషేకం చేశారు. అరవై ఏళ్ల కాంగ్రెస్ పాలనలో చేయని కుల గణనను బీజేపీ ప్రభుత్వం చేస్తుందన్నారు.

ఇల్లందకుంట: బీజేపీ ఇల్లందకుంట మండల అధ్యక్షుడు బైరెడ్డి రమణారెడ్డి ఆధ్వర్యంలో మండలకేంద్రంలో ప్రధాని చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. నాయకులు సురేందర్‌రెడ్డి, రాంబాబు, శ్రీనివాస్, సాంబయ్య, ఎండీ.షఫీ, లింగా రెడ్డి, లావణ్య, మురహరిగోపాల్, సునీల్, రమేష్,శ్రీధర్, స్వామిదాస్, వెంకటేష్ పాల్గొన్నారు.

శంకరపట్నం: కేశవపట్నంలో బీజేపీ నాయకులు మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. మండల అధ్యక్షుడు అనిల్, జిల్లా ప్రధానకార్యదర్శి వెంకట్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.



ఇల్లందకుంటలో క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు

జమ్మికుంట: పట్టణంలోని గాంధీ చౌరస్తా వద్ద బీజేపీ పట్టణ అధ్యక్షుడు కొలకాని రాజు ఆధ్వర్యంలో మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు సంపత్‌రావు మాట్లాడుతూ కుల గణనతో దేశంలోని వివిధ కులాల, సామాజిక, ఆర్థిక స్థితిగతులు తెలుసుకొని ప్రభుత్వ సంక్షేమ పథకాలు సమర్థవంతంగా అమలు చేయడానికి అవకాశం ఉంటుందన్నారు.

రామడుగు: మండల కేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షుడు రవీందర్ ఆధ్వర్యంలో మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. నాయకులు రాంకిషన్, నరేష్, శ్రీకాంత్‌గౌడ్, నర్సింగం, రవీందర్, బద్దం లక్ష్మారెడి పలువురు పాల్గొన్నారు.గన్నేరువరం: మైలారం, గుండ్లపల్లిలో బీజేపీ బూత్ అధ్యక్షులు రాజమల్లు, రవి, జలపతిరెడ్డి ఆధ్వర్యంలో మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు.

### పశువులకు టీకాలు

మానకొండూర్: మండలంలోని కొండపల్కల గ్రామంలో శుక్రవారం పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు. కార్యక్రమంలో డాక్టర్ సుష్మిత, అరవింద్‌రెడ్డి, సిబ్బంది విజయలక్ష్మి, సంధ్య, మమత, రాణి, కిరణ్, కనకయ్య, పోచయ్య, రైతులు, తదితరులు పాల్గొన్నారు.





### ఆటో ర్యాలీ

శంకరపట్నం: మండలంలో శుక్రవారం ఆటోడ్రైవర్లు ర్యాలీ నిర్వహించారు. 27న హైదరాబాద్‌లో ఆటో ఆకలి కేకలు మహాసభ నిర్వహించనున్నామని తెలిపారు. కేశవపట్నంలో మహాసభ కరపత్రాలు ఆవిష్కరించారు. తాడికల్ నుంచి కొత్తగట్టు వరకు నిర్వహించిన ర్యాలీలో ఆటో డ్రైవర్లు సంపత్, కిషోర్, నంది, చారి, ఓదెలు, ముజ్జు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.